

# జై భీమ్

తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 318 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 15, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## వికలాంగులకు రాజ్యాంగ ఫలాలు

# అందని ద్రాక్షయ్యేనా..







వికలాంగులకు న్యాయం జరగకపోతే రాజ్యాంగం కూడా క్షమించదు

వికలాంగుల విన్నపాలను పట్టించుకోని ప్రభుత్వం

ఒక్క వికలాంగుడు ఉన్నత స్థాయి ఉద్యోగం సాధిస్తే సంక్షేమాన్ని స్థాపించుకోగలరు

వికలాంగులను విమర్శిస్తున్న ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు

ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్న వికలాంగులు

అవమానాలను అణిచివేతలను తట్టుకొని జీవనం కొనసాగిస్తున్న వికలాంగులు

ప్రభుత్వం గెలుపులో ముఖ్యపాత్ర పోషించింది ముమ్మాటికి వికలాంగులే

చట్టంలోని సమాన హక్కులకు విరుద్ధమైన జీవితాలను అనుభవిస్తున్న వికలాంగులు

ప్రభుత్వం మేనిఫెస్టోనే గుర్తించకపోతే వికలాంగులను మోసం చేసినట్టు కాదా!

కులాలకు మతాలకు అతీతంగా వికలాంగుల చట్టం అమల్లో ఉంది

చట్టం అమల్లో ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం

ఏళ్ల తరబడి అణచివేతకు గురవుతున్న ఏకైక "జాతి" వికలాంగులే : డాక్టర్ బరిగెల శివ

(జై భీమ్ న్యూస్, హైదరాబాద్ డెస్క్)

భారత రాజ్యాంగాన్ని గౌరవించాలనే గొప్ప మనస్తత్వం కలిగినోళ్లు మాత్రమే వికలాంగులను సరైన రీతిలో గౌరవిస్తారని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రస్తుత కాలంలో ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటూ జీవించడం సకలాంగుల వల్లనే కావడంలేదని అలాంటిది వికలాంగులు ఆర్థిక ఇబ్బందులను ఎదురుకుంటూ ఎలా జీవించగలరని ప్రభుత్వాలకు గుర్తుకు చేశారు.వికలాంగుల జాతిపై వివేక్షత నేటి కక్ష సాధింపు ఏమి కాదని అనాది కాలం నుండి వివక్షకుతకు గురవుతున్న ఏకైక జాతి వికలాంగులు మాత్రమే అని చెప్పుకోవాలన్నారు.ధర్మం వైపు న్యాయం వైపు నిజాయితీ వైపు నిలబడుతూ హక్కుల సాధన కోసం పట్టుదలతో పోరాడే పోరాట యోధుల్లో మాత్రం తప్పకుండా వికలాంగులే కనిపిస్తారని మరొకసారి గుర్తుకు చేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన వికలాంగుల హక్కుల పట్ల పూర్తి నమ్మకం పూర్తి విశ్వాసం పూర్తి భరోసా పూర్తి దృఢ సంకల్పం కల్పించుకున్న వికలాంగులు విశ్వాసంతో కూడిన నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి కల్పించి పూర్తిస్థాయిలో ఓట్లు వేసి గెలిపించి తమ బాధ్యతను నెరవేర్చగలిగారన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో నడుస్తున్నారని ప్రభుత్వ ఫలాలు అనుకున్న విధంగా అన్ని జాతులకు చేకూర్చబడుతున్నాయని తెలుపుతున్న ప్రభుత్వం

- మిగతా 2లో..




ప్రొఫెసర్
శ్రీనివాసరావు పెదమళ్ళ
ఎం.ఏ., ఎల్ఎల్. బి.,పీహెచ్. డి, ప్రజాపాలన శాస్త్ర విభాగంద, కాకతీయ యూనివర్సిటీ వరంగల్.
9866067910


## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్



హైదరాబాద్, అక్టోబరు14(జై భీమ్ న్యూస్) :

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.



## పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ

వివరాలు 6లో

## కదులుతున్న బస్సులో మంటలు


ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం

2

## కాళేశ్వరం ఇంజనీర్లకు ఊహించని షాక్..

నిషేధిత జాబితాలోకి ఆ ముగ్గురి ఆస్తులు

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

# వికలాంగులకు రాజ్యాంగ ఫలాలు అందని ద్రాక్షయ్యేనా..

మొదటి పేజీ తరువాయి



వికలాంగులపై ఇంకెంతకాలం వివక్షత చూపిస్తుందంటూ వికలాంగుల సమాజం ఏలెత్తి చూపిస్తుందన్నారు.వ్యతిరేక స్వరం వినిపిస్తే చాలు అణిచివేత ధోరణిని ప్రదర్శిస్తున్న పాలకులు చివరకు వికలాంగులను సైతం అణిచివేయడంలో ఎక్కడ కనికరం చూపటం లేదనేది స్పష్టంగా తేలిపోతుందన్నారు. సమాజంలో ప్రజాస్వామ్య హక్కులు రక్షించబడుతున్న సమయంలో రాజ్యాంగంలోని సమాన చట్టాలను సమపాలుగా అమలుపరచాల్సిన ప్రభుత్వాలు కేవలం వికలాంగులకు మాత్రమే హక్కులను కల్పించకుండా మిగతా అన్ని జాతులను ఆదుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని నేడు వికలాంగుల అనుభవిస్తున్న అణిచివేత స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. వికలాంగులను కన్నీళ్లు పెట్టిస్తూ వికలాంగుల సంక్షేమాన్ని ఏర్పాటు చేయని ప్రభుత్వం తెలంగాణ ప్రజల్లో తమ విశ్వాసాన్ని ఎలా బలపరుచుకొని తిరగ్గలదు అంటూ ప్రశ్నించారు.

**ఆచార్య శ్రీనివాస రావు ఆదర్శవ్యాసకులు..**

భూమి పుట్టిన కానుంచి ముక్కోటి దేవతల్లో సూర్యుడి రధసారధి అయిన అరుణుడు,యమధర్మరాజు, అన్ని పూజలకు ప్రథముడైన వినాయకుడు,దృతరాష్ట్రుడు, పాండురాజు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది వికలాంగులైన దేవుళ్లు ఉన్నారు. ఈ వికలాంగ దేవుళ్ళు వీరి సంతతి దేవుళ్ళకు సకలాంగులు కనిపిస్తారు గానీ గుడి మెట్ల దగ్గర భిక్షాటన చేస్తూ ఉన్న వీరి దివ్యా దృష్టి వికలాంగులకు చేరటం లేదనేది జగద్విదితం. ఈ వికలాంగ దేవుళ్ళు ను దృష్టి లో పెట్టుకొని బహుశ ప్రధాన మంత్రి మోదీ వికలాంగులకు "దివ్యాంగులనీ" పేరు అయితే ఇచ్చినారు కాని చట్టం దృష్టిలో అందరూ సమానమే. స్వేచ్ఛ,స్వాతంత్ర ఫలాలను అన్ని రంగాల్లో వికలాంగులు కూడా అందరిలా పొందాలని ఐక్యరాజ్య సమితి చెప్పిన వికలాంగుల హక్కుల చట్టం 2016 లో రాజ్యాధికారం ను పొందుపర్చలేదనేది యదార్థం. మనకు స్వాతంత్ర్యం వచ్చినా తర్వాత మన రాజకీయ అధిపతులకు 1996 వరకు యాదికి లేదు.50 సంవత్సరాలకు సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యం 1995 చట్టం రాలేదంటే వికలాంగుల సంక్షేమం పట్ల మన ప్రజాస్వామ్యంలో ఉన్న స్థానం అర్థం చేసుకోవచ్చు. వికలాంగుల హక్కుల చట్టాలు 1995, మరల ఇరవై ఏళ్ల తర్వాత ఇచ్చిన 2016 ఏదైనా విద్య, ఉద్యోగ రిజర్వేషన్ మాత్రమే. సమాజంలో వికలాంగులు 21 రకాలు కలిపి 20 శాతం ఉన్న వీరి ఓటు బ్యాంకును ప్రతిసారీ దోపిడి చేయడం రాజకీయ పార్టీలకు షరా మామూలుగా మారింది. వికలాంగులను పరికరాలకు, పెన్షన్లకు పరిమితం చేసిన ఏలిన, ఏలుతున్న ప్రభుత్వాలు రాజకీయ రిజర్వేషన్స్ లు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కల్పించడానికి మనస్సు రాలేక మీన మీసాలు లెక్క పెట్టుతున్నాయి. వికలాంగులకు ఎకాడికి తిని ఉండాలి, తినటానికి లేకుంటే అడుక్కు తినాలి. వికలాంగులు రాజ్యాంగ, చట్టాల ఫలాలు పొందడానికి అర్హులుగా మన భారతావనిలో కనిపించక పోవడం విచారకరం. జనాభాలో 20 శాతం ఉన్న వికలాంగులు మన సభ్య సమాజంలో ఉన్న 2000 కులాలకు ఆత్మ బంధువులు. తన కులం సకలాంగుడి మీద వికలాంగులు గెలవలేరు, ఎదగలేరు. అట్లా అని వికలాంగులు తమ కులాన్ని వదిలి పెట్టి తన వైకల్యంతో,ఆత్మగౌవరంతో ఎదగలేరు, బ్రతకలేరు. సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, అన్ని రంగాల్లో సంపూర్ణ భాగస్వామ్యం వికలాంగులు సాధించలేరు. ప్రభుత్వాలు సకల పౌర, రాజకీయ సామాజిక, ఆర్థిక, సంస్కృతిక హక్కులను వికలాంగులకు ప్రసాదిస్తున్న దాఖలాలు సెర్చ్ లైట్ వేసి వెదికినా మచ్చుకైన కనిపించక పోవడం హాస్యాస్పందకంగా ఉంది. పరిపాలనలో సకలాంగుల గుత్తా ఆధిపత్యం, పెత్తనం, రాజకీయంలో నిర్ణయాధికారంలో వికలాంగులకు భాగస్వామ్యం లేక పోవడం, అధికారుల అలసత్వం లేదా నిర్లక్ష్యం మరియు చీత్కార ధోరణులు, సమాచార లోపం,అన్నింటి మించి సమాజపు చులకన భావం మూలంగా వికలాంగులు అధమ శ్రేణి పౌరులు గానే పరిగణించబడటం కడు శోచనీయం. వికలాంగుల సమస్యలను మానవ హక్కుల కోణం నుండి వికలాంగుల అన్ని సాధికారితల దృష్టి నుండి, రాజ్యాంగ హక్కుల కోణం నుండి పరిశీలించి పరిష్కారాలు కనుకొనే విధంగా ఏ రాజకీయ పార్టీ గాని, ప్రభుత్వాలు గానీ పాటు పడటం లేదనేది కొట్టొచ్చినట్లు కనపడతుంది. దినదిన గండంతో నిండా నూరేళ్ళు బతికిన ఒక్క వికలాంగుడు కూడా మన సమాజంలో కనపడటం లేదు. కడుపులో పడిన కానుంచి తల్లిదండ్రుల అమాయకత్వం , తెలియని తనం వల్ల, ప్రభుత్వాల లోపభూయిష్టమైన పాలనా మూలంగా అనేక రకాల వికలాంగులు తయారు అవుతున్నారు. మన సభ్య సమాజంలో అంగ వైకల్యం పేరుతో పరి పరి పదాలతో అత్యంత వివక్షతకు,అపహాస్యాలకు,అవమానాలకు, అన్యాయాలకు, దోపిడీలకు గురి చేయడమే కాక దౌర్జన్యాలు, అత్యాచారాలు, శారీరక, మానసిక దాడులు, అకృత్యాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. కంచె చేను మేసిన చందంగా రక్షించవలసిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, రాజకీయ అధిపతులు, పాలనా అధిపతులు వికలాంగుల పట్ల సవితి తల్లి ప్రేమ ఒలక పోస్తూ కపట నటనతో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం సిగ్గు చెట్టైన విషయం. రాజకీయ ప్రక్రియలో అందరికీ జనాభా ప్రతిపదికిన భాగస్వామ్యం కల్పించటం ప్రజాస్వామ్య మౌళిక సూత్రం. రాజకీయ అధికారం ఎవరి చెప్పు చేతల్లో ఉంటుందో వారే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుంది.నిర్ణయాధికారం లో భాగస్వామ్యంతో పాటు సమాజంలో గౌరప్రదమైన స్థానాన్ని వికలాంగులు పొందలేక పోతున్నారు. నిరక్షరాస్యత,అంటరానితనం, వివక్షతలు, ఆత్మన్యూనతా భావాలు పోయే విధంగా ఏ విధి విధానాలు కల్పించక పోయేసరికి ఆత్మ స్థైర్యం కలగటం లేదు. వికలాంగులు పారాడే వయస్సు నుండే ప్రతి అడుగు నిత్యం పోరాటంతో నేర్చుకొన్నారు. పోరాడితే ఇంకా కొత్తగా వికలాంగులకు పోయేది ఏమీ లేదని సోయి రావాలి. సార్వత్రిక ఎన్నికలప్పుడు వికలాంగుల ఓటు బ్యాంకు ను దోపిడి చేయడానికి హామీలు ఇచ్చి గెలిసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కు తున్న పార్టీలకు చరమ గీతం పాడటానికి సిద్ధం కావలిసిన అవసరం ఉంది. అంతెందుకు పార్లమెంట్ ఎన్నికలప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు భాగస్వామ్యం కల్పిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పినా కాంగ్రెస్ ఆ హామీని గాలికి వదిలేసింది. ఎన్నికల్లో వికలాంగుల ఓట్లను వాడుకుని గెలిసిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి, మంత్రులు, ఏం ఎల్ ఏ లు చడీ చప్పుడు లేకుండా స్థానిక ఎన్నికలకు పోవడం చాలా విడ్డూరంగా ఉంది. జనాభా లో ఇరవై శాతం ఉన్న వికలాంగులను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతలు విస్మరించడం జరిగింది. ఒకవైపు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని వికలాంగులు ఉద్యమాలు చేస్తున్న కూడా చీమ కుట్టినట్లుగా లేకుండా పోయింది. "మార్పు" అనే అభివృద్ధి లో వికలాంగులు పనికి రాని వారిగా మిగిలిపోయారు. ఈ దిశలో వికలాంగులందరూ గ్రామ స్థాయి నుండి ఏకమయ్యే అధికార, ప్రతి పక్ష పార్టీ నేతలను నిలదీయాలి. అన్ని రాజకీయ పార్టీలకు కనువిప్పు కల్పించడానికి స్థానిక సంస్థల ఎన్నికలను వికలాంగులు వారి కుటుంబ సభ్యులు బహిష్కరణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# కేయూ పరిధిలోని డిగ్రీ కోర్సులకు ఫీజులు యధాతధం

**విద్యార్థి సంఘాల ధర్నాలను అభినందించిన వీసీ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్**
**ఫీజులు పెంచేది లేదని తేల్చి చెప్పిన రిజిస్ట్రార్. వి. రామచంద్రం**
**పాలన నిర్ణయాలను సైతం వెనక్కి తీసుకొని విద్యార్థులకు న్యాయం చేస్తున్న వైనం**
**ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన మైన చర్యలు తీసుకుంటాం**
**విద్యార్థి సంఘాల ముఖాముఖిలో రిజి స్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం**



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :**

గత కొద్ది రోజులుగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో నాన్ ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన పరీక్షా ఫీజులు పెంచబడినయని వాటిని తక్షణమే తగ్గించాలని కాకతీయ విశ్వవిద్యాల విద్యార్థి సంఘాలు పరిపాలన భవనం ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించిన విషయం విధితమే.కేయూ పాలకులు పాలనాధికారులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయానికి అధిక సంఖ్యలో ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఫీజులు దండుకుంటున్నారని గమనించిన కేయూ వీసి, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్,పెంచిన ఫీజులను నియంత్రిస్తుండమే కాకుండా పాత ఫీజులనే యధా విధంగా కొనసాగించాలని నిర్ణయం చేస్తుండడంతో పాటు అధికారికంగా సర్క్యులర్ విడుదల చేయడం అధికారుల సానుకూల మనస్తత్వానికి నిదర్శనం.ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు లోతైన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన కేయూ ఉన్నతాధికారులు ప్రైవేట్ కళాశాలలు అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతుండడాన్ని తక్షణమే నియంత్రించాలని లేనిపక్షంలో ఆధారాలు వెలుగులోనికి వస్తే ఆయా కళాశాలలను బాధ్యులను చేస్తూ కఠిమైన చర్యలు చేపడతామని విద్యార్థి సంఘాలకు పూర్తిస్థాయిలో రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం హామీ ఇస్తూ స్పష్టంగా వెల్లడించారు.వివరాలను పరిశీలించగా అకాడమీక్ 2025%-%26 విద్యా సంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ (నాన్-ప్రొఫెషనల్) కోర్సులకు, 2024 %-% 25 లో ఉన్న కామన్ సర్వీస్,పరీక్షా ఫీజులనే కొనసాగిస్తారని.నిర్ణయం తిసుకునట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్ లు ఈ విషయాన్ని విద్యార్థుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఫీజుల పెంపు గురించి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

# నూతన డిజిపి బత్తుల శివధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈ.వి. శ్రీనివాస్ రావు



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

ఇటీవల రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి.జి.పి)గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డి ఐ.పి.ఎస్,ని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 21 నుండి ప్రారంభమయ్యే పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. దీనికి డిజిపి బత్తుల శివధర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .

# కదులుతున్న బస్సులో మంటలు

## ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం

**జైసల్మేర్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్):**

రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

# ఏఆర్ ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయాన్ని సహించం

**పాత పద్ధతిలోనే ప్రమోషన్లు కల్పించాలి**
**కేయూ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం నేతల డిమాండ్**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :**

కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఏఆర్) పదోన్నతుల్లో వర్సిటీ ఉన్నతాధికారులు వెలువరిం చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ న్ను వెంటనే రద్దు చేయాలని పాత పద్ధతిలోనే ప్రమోషన్లు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంను కలిసి ఏఆర్ ప్రమోషన్లపై తమ అభ్యంతరాలపై వినతి పత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత 50 ఏళ్ళుగా కేయూ ఏర్పడినప్పటి నుంచి అసిస్టెంట్ రిజిస్ట్రార్ల ప్రమోషన్లు ఉద్యోగుల సీనియార్టీ ప్రతిపాదికగా ఇస్తున్నారని తెలిపారు. తాజాగా ఇటీవల ఏఆర్ ప్రమోషన్లకు పరీక్షల విధానాన్ని తెస్తామని వర్సిటీ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం చేసే నూతన టెస్ట్ విదానాన్ని విరమించుకోవాలని హెచ్చరించారు. రాజ్యాంగ మార్గదర్శకాలను కాలరాస్తు కొత్త విధానం తెస్తున్నారని మండిపడ్డారు. టెస్టో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ధ్వజమెత్తారు. ఏఆర్ పదోన్నతి నోటిఫికేషన్ నురద్దు చేసి పాత విధానంలో ప్రమోషన్లు ఇవ్వకపోతే ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. వెంటనే కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్రెడ్డి నోటిఫికేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేయూలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతికి కుట్ర పూరితంగా వ్యవరిస్తే సహించేదిలేదన్నారు. తమ డిమాండ్లను వీసీ ప్రతాప్ రెడ్డి పెడచెవిన పెట్టినట్లయితే ఆందోళనకు సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం బాధ్యులు బొల్నేపాక ప్రభాకర్, నమిండ్ల కిరణ్కుమార్, బొక్కమొగిలి, దామెర ప్రకాశ్, దామోదర ఆనంద్, పి.భాస్కర్, సేవ్య, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ఇంజనీర్లకు ఊహించని షాక్..

## నిషేధిత జాబితాలోకి ఆ ముగ్గురి ఆస్తులు

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

కాళేశ్వరం లిఫ్ట్ ఇగిరేషన్ (కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్) నిర్మాణంలో భాగస్వాములైన ప్రభుత్వ ఇంజినీర్లకు మరో బిగ్ షాక్ తగిలింది. ఇటీవలే ఏ.సీ.బీ (ఏ.సీ.బీ) తనిఖీల్లో పట్టుబడిన మాజీ ఈఎన్సీ హరిరాం (హరిరాం), ఈఈ నూనె శ్రీధర్ (శ్రీధర్), మాజీ ఈఎన్సీ మురళీధర్ (మురళీధర్) ఆస్తులను విజిలెన్స్ వింగ్ నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ ముగ్గురి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.400 కోట్ల పైచిలుకే ఉటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉండటంతో కోర్టులో కేసు తేలే వరకు ఆస్తుల విషయంలో ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా వారి ఆస్తులను విజిలెన్స్ వింగ్ నిషేధిత జాబితాలో చేర్చడం హాట్ టాపిక్‌గా మారింది. కాగా, ఈ ఏడాది కాళేశ్వరం కార్యనిర్వాహక ఇంజినీరు నూనె శ్రీధర్ (నూనె శ్రీధర్) ఇళ్లు, బంధువుల ఇళ్లపై ఏ.సీ.బీ దాడులు నిర్వహించగా కళ్లు చెదిరే అక్రమాస్తులు స్వాధీనమైన విషయం తెలిసిందే. నీటి పారుదల శాఖలో ఏఈఈగా చేరిన నూనె శ్రీధర్ జూన్‌లో అరెస్టయ్యే నాటికి ఈఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎక్కువ కాలం కాళేశ్వరం ప్రాజెక్టులోనే పని చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించిన ఏ.సీ.బీ.. శ్రీధర్, ఆయన భార్య, కుమారుడు, కుమార్తె, బినామీల పేరు మీద మొత్తం రూ.110 కోట్లకుపైగా ఆస్తులను కూడబెట్టినట్లుగా గుర్తించారు. ప్రాణహిత- చేవెళ్ల (ప్రాణహిత - చేవెళ్ల) సుజల స్రవంతి ఎత్తిపోతల పథకంతో పాటు రీడిజైనింగ్ అనంతరం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చీఫ్ ఇంజినీరుగా కీలక పాత్ర పోషించిన భూక్యా హరిరాం (హరి రాం)ను ఈ ఏడాది మేలో ఏ.సీ.బీ అరెస్టు చేసింది. ఆ సమయంలో ఆయన గజ్వేల్ ఈ.ఎన్సీగా, కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి నిధులు సమకూర్చిన కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఎం.డీగా ఉన్నారు. హరిరాం అరెస్టు అనంతరం నీటిపారుదల శాఖ ఆయనను సస్పెండ్ చేసింది. ఇక నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్.చీఫ్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన చీటి మురళీధర్ (చీటి మురళీధర్ )పై ఈ ఏడాది జులైలో ఏ.సీ.బీ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించి అరెస్టు చేసింది. పట్టుబడిన ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.100 కోట్లకుపైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

## కాకతీయ యూనివర్సిటీ ఫీజు పెంపు రద్దు చేయాలి

**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆందోళన**





**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులపై అధిక ఫీజులు విధించడం అన్యాయమని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ఎస్.ఎస్.యూ) ఆధ్వర్యంలో విద్యార్థులు అశోక జంక్షన్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ ం ఇప్పటివరకు యూనివర్సిటీ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.80, ఇతర యూనివర్సిటీ ఫీజులు రూ.1,300 మాత్రమే వసూలు చేసేవారు. అయితే, ఇప్పుడు వాటిని ?3,250కు పెంచడం పేద విద్యార్థులపై అన్యాయమని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారు. వారికి ఈ భారీ ఫీజులు భరించడం అసాధ్యం. కాబట్టి యూనివర్సిటీ వెంటనే ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేదంటే యూనివర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ ఆందోళనలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టుపల్లి శివకుమార్, కార్యదర్శి ఉల్లే రావుబాన్ని, విద్యార్థులు రాజ్‌కుమార్, నాగరాజు, కార్తీక్, శ్రీరామ్, చరణ్, మహేష్, పవన్, సునీల్, శ్రావణ్, యశ్వంత్, గణేష్, శ్రీనాథ్, కీర్తన, లయకరి, ఝాన్సీ, నవ్య, శృతి, యశ్వంతి, శాలిని, రవళి, బిందు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఫీజు పెంపు రద్దు చేయాలి %-% విద్యార్థుల హక్కులను రక్షించాలి అంటూ నినాదాలు చేశారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫీజులు తగ్గించాలని డిమాండ్

**కేయూ పరిపాలన భవనం వద్ద డి.ఎస్.ఏ ధర్నా**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ విద్యార్థులపై విధించిన అధిక ఫీజులను తక్షణమే తగ్గించాలని, యూనివర్సిటీ ఇచ్చిన ఫీజు పట్టికను పట్టించుకోకుండా అదనపు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డి.ఎస్.ఏ) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డి.ఎస్.ఏ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట మంగళవారం విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

**ఫీజుల పెంపు పేద విద్యార్థులపై భారమవుతోంది : ఉప్పుల శివ..**

డి.ఎస్.ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ ం ఇటీవల కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీ పెంపులు చోటుచేసుకున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంత పెద్ద మొత్తాలు చెల్లించడం సాధ్యం కాదు. ఇంతకుముందు ఉన్న రిజిస్ట్రేషన్ ఫీజు రూ.80 కాగా, ఇప్పుడు రూ.1,200కు పెంచడం సిగ్గుచేటు. మొత్తం విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు రూ.1,340గా ఉండగా, ప్రస్తుతం రూ.3,250 వసూలు చేస్తున్నారు. ఇది పూర్తిగా అన్యాయం" అన్నారు. యూనివర్సిటీ ఫీజు పట్టికను పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు స్వచ్ఛందంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అయినా యూనివర్సిటీ అధికారులు నిశ్చేష్టులుగా చూస్తున్నారు. వెంటనే ఈ అవకతవకలను అరికట్టి, సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే వేలాది మంది విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఏ నాయకులు సంజయ్, జాషువా, రాజ్‌కుమార్, శశిధర్, శ్రీధర్‌తో పాటు పెద్ద ఎత్తున డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఫీజు పెంపు రద్దు చేయాలి %-% పేద విద్యార్థుల భవిష్యత్తు రక్షించాలి అంటూ నినాదాలు చేశారు.

## వరంగల్‌లో ప్రైవేట్ జాబ్ మేళా అక్టోబర్ 16న నిర్వహణ


**వరంగల్ జై భీమ్ న్యూస్**

ఉద్యోగార్థుల కోసం వరంగల్ జిల్లా ఉపాధి మార్పిడి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రైవేట్ జాబ్ మేళా ఈ నెల 16న (బుధవారం) ఉదయం 11 గంటలకు నిర్వహించబడనుంది. హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐ (బాయ్స్), ములుగు రోడ్ వద్ద ఈ మేళా జరగనుందని జిల్లా ఉపాధి అధికారి భద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో హాలమార్క్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సంస్థలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాలకు నియామకాలు చేపడతారని తెలిపారు. ఉద్యోగ వివరాలు.. కంపెనీ పేరు హాలమార్క్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ఉద్యోగాలు... రికవరీ ఏజెంట్లు (రికవరీ ఏజెంట్స్) ం అర్హత: ఎస్ఎస్ఎస్సి/ఇంటర్, ఖాళీలు: 30, పురుషులు మాత్రమే, వయస్సు: 24 నుండి 40 సంవత్సరాలు, జీతం: ?17,000%-?%35,000, ఉద్యోగ స్థలం: వరంగల్%-%హనుమకొండ. టెలికాలర్స్ (టెలి కాలర్స్) ం అర్హత: ఎస్ఎస్ఎస్సి/ఇంటర్, ఖాళీలు: 30, పురుషులు/మహిళలు, వయస్సు: 24 నుండి 30 సంవత్సరాలు, జీతం: ?14,000%-?%25,000, ఉద్యోగ స్థలం: కరీంనగర్. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటాతో అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్ 9346170953 ను సంప్రదించవచ్చు.

# ఉపాధ్యాయుల కోసం డిజిటల్ లెర్నింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**కోడింగ్, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన పెంపు లక్ష్యం**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**



వరంగల్ జిల్లాలోని 13 మండలాల పరిధిలో ఆరు నుండి తొమ్మిది తరగతులకు ఫిజికల్ సైన్స్, గణితం బోధించే ఉపాధ్యాయుల కోసం మూడు రోజులపాటు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ అనే శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమం బాలాజీ ఇంజనీరింగ్ కాలేజ్, జయముకి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యాసంస్థల్లో జరుగగా, మొత్తం 322 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు మాట్లాడుతూ ంఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు కోడింగ్, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా వారిని 21వ శతాబ్దపు సవాళ్లకు సిద్ధం చేయాలి" అని సూచించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ మాట్లాడుతూ ం ప్రభుత్వం అందించిన 6 నుండి 9 తరగతుల డిజిటల్ పుస్తకాల ఆధారంగా విద్యార్థులు కోడ్ మిత్ర యాప్ ద్వారా షెడ్యూల్ ప్రకారం ప్రాక్టీస్ చేయాలి. ఉపాధ్యాయులు కానా అకాడమీలో రిజిస్ట్రేషన్ చేసుకొని సైన్స్, మ్యాథమెటిక్స్ వీడియో పాఠాలను షెడ్యూల్ ప్రకారం బోధించాలి. పాఠశాలల్లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను తప్పనిసరిగా ఉపయోగించి బోధనను సాంకేతికంగా మెరుగుపరచాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల విద్యాశాఖ అధికారులు కొర్ర సారయ్య, సరళ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, పాపమ్మ, అలాగే డిఆర్పీలు, సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలు, కాల్వలు, మరియు సాగు నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**చెరువుల శిఖం భూములను రక్షించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు తక్షణమే చేపట్టాలి...**
**రైతులకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి...**
**చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి...**
**వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని..**
**చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటా...**
**నీటిపారుదల శాఖ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, సీతక్క, ఎమ్మెల్యేలు గండ్ర, యశస్విని, నాగరాజు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**




హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిలి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క),ఎం.పీ బలరాం నాయక్, సహచర ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ "వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని చెరువులు, కుంటలు, కాల్వలు, మరియు సాగు నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా పూడికతీత పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి చెరువు శిఖం భూములను రక్షించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు తక్షణమే చేపట్టాలి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపు చేయడం ద్వారా వ్యవసాయ రంగం బలోపేతం అవుతుంది," అని పేర్కొన్నారు. అదేవిధంగా డీ-8, డీ-9 కాల్వల పునరుద్ధరణ, మరియు వడ్లకొండ చెరువు కట్ట బలోపేతం చెరువు మీద కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం వంటి నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పూర్తి చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా చెరువులు, కుంటలు లేదా కెనాళ్లపై కబ్జా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అధికారులు ఇలాంటి అక్రమాలపై నిశితంగా పర్యవేక్షణ చేస్తే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. "రైతుల శ్రమను గౌరవించాలంటే నీటి పారుదల వ్యవస్థలు సక్రమంగా ఉండాలి. అధికారులు క్రమం తప్పకుండా స్థల పరిశీలనలు చేసి, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి," అని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్ - చీఫ్ రాహుల్ బొజ్జ, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, అధికారులు ఎస్సీలు, సీఈలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# బి.సి, జె.ఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్‌కు ఏ.ఐ.వై.ఎఫ్ సంపూర్ణ మద్దతు

**బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి**

**డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర**

**ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి**




**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

బి.సి రిజర్వేషన్ల సాధనకు వివిధ బి.సి సంఘాలతో ఏర్పడిన 'బి.సి ఐక్య కార్యాచరణ కమిటీ'–(బి.సి జె.ఏ.ఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ.ఐ.వై.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం హిమాయత్ నగర్ లోని ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర. లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీ.జే.పీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీ.జే.పీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈ.డబ్ల్యూ.ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు.గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీ.జే.పీ ఎం.పీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీ.జే.పీ ఉండడం వల్లనే ఈ రోజు, ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీ.జే.పీని భూస్థాపితం చేయాలని అన్నారు. అదే విధంగా ఈ సమావేశంలో సీ.పీ.ఐ పార్టీ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ నెలలో మూడు రోజుల పాటు హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించాలని, అన్ని జిల్లాల్లో యువజన సంఘాన్ని బలోపేతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో ఏ. ఐ.వై.ఎఫ్.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, యుగంధర్,చేపూరి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం"సంఘటన్ సృజన్ అభయాన్"





**జై భీమ్ న్యూస్ (పరకాల)**

జిల్లా అధ్యక్షుల ఎన్నిక పారదర్శకం గా జరుగుతుంది. పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఐ.సి.సి, పి.సి.సి పరిశీలకులు. మంగళవారం పరకాల పట్టణంలోని "లలిత కన్వెన్షన్ హాల్" నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"సంఘటన్ సృజన్ అభియాన్ – ఏ.ఐ.సి.సి, పి.సి.సి పరిశీలకులతో" పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య గారు,పి.సి.సి. కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్,అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్,మసూద్,రేణుక పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఏ.ఐ.సీ.సీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ)ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని అన్నారు.సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు,పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీ.సీ.సీ అధ్యక్షుడి నియామకంపై ఏ.ఐ.సీ.సీ నేతృత్వంలో టీ.పీ.సీ.సీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏ.ఐ.సీ.సీ కి అందచేస్తారని అన్నారు.ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు.కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని అన్నారు.అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.



# హనుమకొండ ప్రభుత్వ ఐటీఐలో కొత్త కోర్సుల ప్రవేశాలు ప్రారంభం




**హన్మకొండ జై భీమ్ న్యూస్**

హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ (బి. గౌట్ ఐటిఐ, హనుమకొండ)లో 2025%–%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త కోర్సుల ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 17న తరగతులు ప్రారంభమవనున్నాయని ప్రిన్సిపాల్ బి. గోవింద్ తెలిపారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్మార్ట్ అగ్రికల్చర్ (స్మార్ట్ అగ్రికల్చర్) విభాగంలో రెండు కొత్త కోర్సులు ప్రారంభించారని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నీషియన్ (డ్రోన్ టెక్నీషియన్), ఐఓటీ టెక్నీషియన్ (ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ టెక్నీషియన్) కోర్సులు ఉన్నాయి. ప్రతి కోర్సులో 48 సీట్లు కలవని వివరించారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు..**

1. డ్రోన్ టెక్నీషియన్ (6 నెలలు) %–% 48 సీట్లు

2. ఐఓటీ (ఇంటర్నెట్ అఫ్ థింగ్స్) టెక్నీషియన్ %–% స్మార్ట్ అగ్రికల్చర్ (1 సంవత్సరం) %–% 48 సీట్లు

**అర్హతలు – దరఖాస్తు వివరాలు:**

అర్హత: 10వ తరగతి లేదా సమానమైన విద్యార్హత.

అక్టోబర్ 13 నుండి 14 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.

దరఖాస్తు ఫారమ్‌లు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి. ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 17న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఐటీఐ, హనుమకొండలో హాజరుకావాలి. అభ్యర్థులు ఎస్.ఎస్. సి మెమో, కాస్ట్ సర్టిఫికెట్, స్టడీ/బోనాఫైడ్ సర్టిఫికెట్, టీసీ వంటి అసలు పత్రాలతో హాజరుకావాలి. ఈ కొత్త కోర్సులు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలు పెంచుతాయని ప్రిన్సిపాల్ బి. గోవింద్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 9490855355 ను సంప్రదించవచ్చు.

# కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**

వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని వరంగల్ , ఖిలావరంగల్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ రూ. 5,30,61,480/– రూపాయల చెక్కులను, రూ.35, 37, 700 లక్షల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను అందజేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ. కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఉమా దామోదర్, పోశాల పద్మ, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు పూర్ణ చందన,డి.ఆర్.ఓ విజయలక్ష్మి, ఉప కమిషనర్ ప్రసన్నారాణి, తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆచార్య డాక్టర్. కుంట అయిలయ్య రచించిన ఇండస్ట్రియల్ సోషియాలజీ పుస్తకావిష్కరణ

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, సోషియాలజీ విభాగానికి చెందిన సహా ఆచార్యుడు డాక్టర్ కుంటా.అయిలయ్య రచించిన "ఇండస్ట్రియల్ సోషియాలజీ" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్.అయిలయ్యను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, సోషియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్.చంద్రమౌళి, డాక్టర్. రవి తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ ప్రభుత్వ ఐటీఐలో కొత్త కోర్సుల ప్రవేశాలు ప్రారంభం

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ (బి. గౌట్ ఐటిఐ, హనుమకొండ)లో 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త కోర్సుల ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 17న తరగతులు ప్రారంభమవనున్నాయని ప్రిన్సిపాల్ బి. గోవింద్ తెలిపారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్మార్ట్ అగ్రికల్చర్ (స్మార్ట్ అగ్రికల్చర్) విభాగంలో రెండు కొత్త కోర్సులు ప్రారంభించారని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నీషియన్ (డ్రోన్ టెక్నీషియన్), ఐఓటీ టెక్నీషియన్ (ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ టెక్నీషియన్) కోర్సులు ఉన్నాయి. ప్రతి కోర్సులో 48 సీట్లు కలవని వివరించారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు..**

1. డ్రోన్ టెక్నీషియన్ (6 నెలలు) %-% 48 సీట్లు
2. ఐఓటీ (ఇంటర్నెట్ అఫ్ థింగ్స్) టెక్నీషియన్ %-% స్మార్ట్ అగ్రికల్చర్ (1 సంవత్సరం) %-% 48 సీట్లు

**అర్హతలు – దరఖాస్తు వివరాలు:**

అర్హత: 10వ తరగతి లేదా సమానమైన విద్యార్హత.

అక్టోబర్ 13 నుండి 14 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.

దరఖాస్తు ఫారమ్‌లు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి. ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 17న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఐటీఐ, హనుమకొండలో హాజరుకావాలి. అభ్యర్థులు ఎస్.ఎస్. సి మెమో, కాస్ట్ సర్టిఫికెట్, స్టడీ/బోనాఫైడ్ సర్టిఫికెట్, టీసీ వంటి అసలు పత్రాలతో హాజరుకావాలి. ఈ కొత్త కోర్సులు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలు పెంచుతాయని ప్రిన్సిపాల్ బి. గోవింద్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 9490855355 ను సంప్రదించవచ్చు.

# ఖమ్మంలోని యూనివర్సిటీ పీ.జీ కాలేజీని సందర్శించిన కే.యూ వి. సి.ప్రతాప్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (ఖమ్మం)**

కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఖమ్మం లోని యూనివర్సిటీ పీజీ కాలేజీని నేడు సందర్శించారు. ఆయన కాలేజీ ప్రాంగణంలో ఉన్న వసతులు, గ్రంథాలయం, తరగతి గదులు, వ్యాయామ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలేజీలోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వసతులు, వనరుల వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవికుమార్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్. రవి కుమార్ సిబ్బందిని వైస్ చాన్సలర్ కు, పరిచయం చేసి, కాలేజీ కార్యకలాపాలపై వివరాలు అందించారు.

# పోలియో చుక్కల సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతం

**వరంగల్ జిల్లాలో 108% లక్ష్య సాధన ు డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు**



**వరంగల్ జై న్యూస్**

జిల్లా వ్యాప్తంగా సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ (పోలియో ఎస్ఎన్ఐడి) కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు తెలిపారు. మొదటి రోజు జిల్లాలోని 101 పోలియో కేంద్రాలలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ బృందాల ద్వారా ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు అందించారని చెప్పారు. కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా చుక్కలు వేయించుకోని పిల్లల కోసం ప్రత్యేకంగా నిన్న మరియు ఈరోజు ఇంటింటికీ తిరిగి సిబ్బంది పోలియో చుక్కలు వేసినట్లు ఆయన వివరించారు. జిల్లాలో ఐదేళ్ల లోపు మొత్తం 20,121 మంది పిల్లలు ఉండగా, ప్రయాణంలో ఉన్నవారు మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులతో కలిపి మొత్తం 20,956 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. దీంతో జిల్లాలో 108 శాతం లక్ష్యాన్ని అధిగమించి పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతమైందని డాక్టర్ సాంబశివరావు ప్రకటించారు. ఈ కార్యక్రమం అమలులో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ మరియు పంచాయతీ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయడం వల్లే జిల్లాలో పోలియో రహిత వాతావరణం కొనసాగుతోందని ఆయన అన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ సాంబశివరావు తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి పలువురు చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్**

**హైదరాబాద్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మస్కతి, షకీలారెడ్డి చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ చేరికల సందర్భంగా కేటీఆర్‌తో మాజీ మంత్రులు మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, రాజీవ్ సాగర్, తుంగబాలు తదితరులు ఉన్నారు.

# గ్రూప్ -1లో జరిగిన అక్రమాలపై విద్యార్థులతో చర్చించేందుకు చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీకి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలోకి వెళ్లకుండా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి నాయకులను అడ్డుకున్న పోలీసులు. సెంట్రల్ లైబ్రరీ ప్రధాన ద్వారం లోపలికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడకుండా అడ్డగించిన పోలీసులు.. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా జాగృతి నాయకుల నినాదాలు. సెంట్రల్ లైబ్రరీ గేటు వద్దనే బైఠాయించి ఆందోళనకు దిగిన కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులు. గేటు వద్దనే గ్రూప్-1 అభ్యర్థులతో మాట ముచ్చట. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ....గ్రూప్ -1లో జరిగిన అక్రమాలపై విద్యార్థులతో మాట్లాడేందుకు ఇక్కడికి వచ్చాను.. లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. కే.సీ.ఆర్ పరిపాలనలో కూడా అవకతవకలు జరిగాయని విద్యార్థులు చెప్పారు. ఆనాడైనా, ఈనాడైనా విద్యార్థులకు న్యాయం జరగాలనే నేను కోరుతున్నా. విద్యార్థులకు ఉద్యోగాలు రావాలనే తెలంగాణ తెచ్చుకున్నాం. గ్రూప్ -1 లో అక్రమాలు జరిగాయని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ఈ ఎగ్జామ్ ను రద్దు చేసి మళ్లీ రీ ఎగ్జామ్ పెట్టండి. ప్రభుత్వం పారదర్శకంగా రిక్రూట్ మెంట్లు చేసి ఉంటే రాత్రికి రాత్రే అపాయింట్ మెంట్లు ఇవ్వాల్సిన అవసరమేముంది? మా పేపర్లను ఇస్తామంటూ ప్రతి విద్యార్థి ఛాలెంజ్ చేస్తున్నాడు.. ఉద్యోగాలు వచ్చిన వారి పేపర్లు బయట పెట్టడానికి ప్రభుత్వానికి భయం ఎందుకు? ర్యాంకర్ల పేపర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు వెనక్కి పోతుంది. ప్రతిభ, ధైర్యం ఉన్న విద్యార్థులు ఛాలెంజ్ చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రావటం లేదు.





**అర్హత లేని వారికి ఉద్యోగాలు రావద్దనే మేము కోరుతున్నాం..**

ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను తుంగలో తొక్కి నాన్ లోకల్స్ 8 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల్లో తిరుగుతూ తెలంగాణలో విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవటం లేదు. రాహుల్ గాంధీ ఇక్కడకు రావాలి. లేదంటే మేము బీహార్ కు వస్తాం. ఈ విధంగా విద్యార్థులకు అన్యాయం చేయవద్దని కోరుతున్నా. రేపు కోర్టులో ఈ అంశంపై విచారణ ఉంది. న్యాయమూర్తులు కూడా ఆలోచన చేయాలని కోరుతున్నా. తెలుగులో పరీక్షలు రాసిన విద్యార్థులకు అన్యాయం చేశారు. గ్రూప్ -1 రాసిన వాళ్లలో పోలీసోళ్ల పిల్లలు కూడా ఉన్నారు. మీ పిల్లలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని ఎందుకు కాపాడుతున్నారని పోలీసులను అడుగుతున్నా. తెలుగు, ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఇది వరకు ఉన్న ప్రభుత్వం అన్యాయం చేసినందుకే ఆ ప్రభుత్వాన్ని ఓడించారు. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ పాత 50 వేల ఉద్యోగాలే ఇచ్చారు తప్ప ఒక్క కొత్త నోటిఫికేషన్ వేయలేదు. తెలంగాణలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం పై పార్లమెంట్ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎందుకు మాట్లాడటం లేదు? గ్రూప్-1 విషయంలో డివిజన్ బెంచ్ లో అనుకూలంగా తీర్పు రాకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తాం. ప్రభుత్వం బేషజాలకు పోకుండా గ్రూప్ -1 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రత్యేకంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను తుంగలో తొక్కి నాన్ లోకల్ పేరు చెప్పి 8 మంది ఆంధ్రావాళ్లను తీసుకొచ్చి ఉద్యోగాలు ఇచ్చారు. మేము ఆంధ్రోళ్లకు ఉద్యోగాలు రావాలని ఉద్యమాలు చేయలే. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాల కోసం ఉద్యమాలు చేశాం. గత ప్రభుత్వంలో నేను కూడా భాగస్వామినే మా వల్ల తప్పు జరిగి ఉండవచ్చు. మనలో మనం తెలంగాణ వాళ్లం తప్పు సరిదిద్దుకోవాలి. అంతేగానీ ఆంధ్రవాళ్ల కోసం ఈ ప్రభుత్వం తలవంచింది. ఆంధ్రోళ్లకు ఎట్ల ఉద్యోగాలు ఇస్తారన్న విషయాన్ని అందరు గమనించాలి. తప్పులు మనం చేస్తే మనమే సరిదిద్దుకుందాం. గ్రూప్-1 ఉద్యోగాలు కచ్చితంగా అమ్ముకొని అవినీతి చేశారు. ఇవ్వాళ కాకపోయిన సరే రేపు ఈ విషయం బయటపడుతుంది. వీటిని ఎదుర్కొనే ధైర్యం లేకనే ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు వరకు వెళు_న్నారు. పేద విద్యార్థులతో ఈ ప్రభుత్వం తలపడుతోంది. ఇది న్యాయమా? లక్షలు ఇచ్చి లాయర్లను తీసుకొచ్చి పేద విద్యార్థులపై ప్రయోగిస్తారా?.

# ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రేపు కాజీపేటలోని పి.జి.ఆర్ గార్డెన్స్‌లో జరిగే నర్సంపేట శాసనసభ్యులు దొంతు మాధవరెడ్డి మాతృమూర్తి దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరుకానుండటంతో, వరంగల్ పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం అధికారులతో కలిసి పి.జి.ఆర్ గార్డెన్స్ ప్రాంగణాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. సీపీతో పాటు అదనపు డీసీపీలు, ఏసీపీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా సీపీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ – ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అంతరాయం లేకుండా, భద్రతా ప్రమాణాల ప్రకారం ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాంగణం చుట్టూ పటిష్ట భద్రత, వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, సీపీ వాహనాల ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లను పరిశీలించి, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌పై సీనియర్ అధికారులతో చర్చించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కాజీపేట చేరుకునే సమయానికి భద్రతా సిబ్బంది తగిన స్థావరాల్లో సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీపీతో పాటు ట్రాఫిక్ డీసీపీ బి. వెంకటేశం, వెస్ట్ జోన్ డీసీపీ ఎన్. నరసింహారావు, ఏసీపీలు ఎ.రమేష్, శ్రీనివాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉండటంతో, భద్రతా చర్యలను బలోపేతం చేస్తామని సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా, సమయానుసారంగా ముగిసేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.



# తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు



**ఖమ్మం జిల్లా (చింతకాని) జై భీమ్ న్యూస్**

మంగళవారం నాడు చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను పూలమాలలతో సత్కరించారు. సంఘీభావంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేలా జర్నలిస్టులు పనిచేయాలని తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ సూచించారు. మండలంలోని సమస్యలను నిష్పాక్షికంగా, నిజాయితీగా ప్రజల ముందుకు తీసుకెళ్లడం ద్వారా పత్రిక విలువలను కాపాడాలి. ప్రజలతో పాటు ప్రభుత్వం మధ్య సేతలా మీడియా వ్యవహరించాలి అని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వార్తా కథనాలు రూపొందించి, అభివృద్ధి దిశగా సమాజాన్ని తీసుకెళ్లే విధంగా వార్తలు రాయాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి, కార్యదర్శి వెన్నబోయిన సురేంద్రబాబు, సలహాదారుడు గండరపు రామారావు, శెట్టి సురేష్, పిచ్చయ్య, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, గుండ్ల రాంబాబు, రాజ్‌కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# లోన్ పేరుతో సైబర్ మోసం

**దాదాపు 8లక్షలు పోగొట్టుకున్న వ్యక్తి**

**హైదరాబాద్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్) :**

సైబర్ మోసాల ఎంతగా అవగాహన కల్పిస్తున్న ప్రజలు మోసపోతునే ఉన్నారు. తాజాగా హైదరాబాద్‌లోని బేగంపేటలో ఓ వ్యక్తిని సైబర్ కేటుగాళ్లు మోసగించారు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. హైదరాబాద్‌లో ఫేక్ ఎన్జీవో లోన్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ స్కాంలో రూ.7.9 లక్షలు బేగంపేటకు చెందిన 30 ఏళ్ల వ్యక్తి మోసపోయాడు. వాట్సాప్ కాల్‌లో ఫౌండర్ సల్మాన్ ఖాన్ డీపీతో ఓ వ్యక్తి రూ.50 లక్షల లోన్ హామీ ఇచ్చాడు. మొదటగా రూ.10 లక్షలు కట్టాలని అడిగాడు. ఆ తర్వాత లోనుకి కావాల్సిన పైసలు ఇస్తానని నమ్మబలికాడు. ఇది నిజమనుకున్న బాధితుడు రూ.7.9లక్షలు కట్టాడు. ఆ తర్వాత బాధితుడిని నేరగాళ్లు మోసం చేశారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అపరిచిత వ్యక్తుల లోన్ ఆఫర్లను నమ్మవద్దని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. ముందస్తు ఫీజులు, టాక్స్‌లు కట్టవద్దని తెలిపారు. సెలబ్రిటీ డీపీలు లేదా అనుమానాస్పద అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ధ్రువీకరించిన రిజిస్టర్ సంస్థల ద్వారా మాత్రమే లోన్ అభ్యర్థించాలని సూచించారు. సైబర్ క్రైమ్ మోసం జరిగితే డయల్ – 1930 ద్వారా లేదా ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# బీ.సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా









**జై భీమ్ న్యూస్(నర్సంపేట) :**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం సాయంత్రం నర్సంపేట బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన విద్యార్థులు, స్టాఫ్ వివరాలను పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వసతి గృహం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూపకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లో రాసి వేయాలని అన్నారు. విద్యార్థులు హాస్టల్ కు వచ్చి వెళ్ళేటప్పుడు బాధ్యత గా కేర్ టేకర్ వెంట ఉండాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహంలో మెరుగైన ఫలితాలు రావాలని అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే వసతి గృహా విద్యార్థులు ముందంజలో ఉంచాలని అన్నారు. 100% మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. చదువులో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వ్యాధిగా ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో ముందుండాలని సూచించారు. చదువులో వెనుకబడ్డ ప్రతి విద్యార్థిపై వసతి గృహ సంక్షేమ అధికారులు తన సొంత బిడ్డల వల్లే భావించి ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి పుష్పలత వసతి గృహ సంక్షేమ అధికారి, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు









**ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు**
**పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ**

**చండీఘడ్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్):**

హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# హనుమకొండ జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

**100.4% లక్ష్య సాధన ు డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**





**హన్మకొండ జై భీమ్ న్యూస్**

సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం (పోలియో ఎస్ఎన్ఐడి)లో భాగంగా హనుమకొండ జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. మొదటి రోజు మొత్తం 472 పోలియో కేంద్రాలలో, బస్టాండులు, రైల్వే స్టేషన్‌లతో పాటు ప్రత్యేక మొబైల్ బృందాల ద్వారా ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించారని ఆయన చెప్పారు. మొదటి రోజు కార్యక్రమం అనంతరం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి, సోమ, మంగళవారం రోజున ఇంటింటికీ తిరిగి వెళ్ళి వారికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు మొత్తం 83,401 మంది ఉన్నారని, ప్రయాణంలో ఉన్నవారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారితో కలిపి మొత్తం 84,654 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. దీంతో 100.4 శాతం లక్ష్యాన్ని అధిగమించి ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ మరియు పంచాయతీ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. పోలియో రహిత తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# డిజిటల్ చెల్లింపుల రంగంపై దృష్టి.. పీఓఎస్ డివైజ్‌లను లాంచ్ చేసిన జోహో...




**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

మెసేజింగ్ యాప్ వాట్సాప్‌కు సవాలు విసురుతున్న జోహో సంస్థ.. ఫిన్ టెక్ రంగంపై కూడా తన పట్టుబిగించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో తాజాగా పీఓఎస్ డివైజ్‌లను లాంచ్ చేసింది. త్వరలో వీటిని అరట్టై యాప్‌తో కూడా లింక్ చేస్తామని తెలిపింది. డిజిటల్ చెల్లింపుల రంగంలో పాతుకుపోయిన ఫోన్ పే, జీపే, పేటీఎమ్‌కు సవాలు విసిరేందుకు అరట్టై రూపకర్త, జోహో కార్పొరేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ వెంబు సిద్ధమయ్యారు. ఆయన సారథ్యంలోని జోహో తాజాగా పాయింట్ ఆఫ్ సేల్ డివైజ్‌లను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. వీటి సాయంతో వ్యాపారులు కస్టమర్ల నుంచి నేరుగా చెల్లింపులు స్వీకరించగలుగుతారు. తన సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌తో ఈ డివైజెస్‌ను ఏకం చేయాలనే వ్యూహంతో సంస్థ ముందుకెళుతోంది. దేశీ యాప్ అరట్టైతో జోహో పే చెల్లింపుల వ్యవస్థను త్వరలో అనుసంధానం చేస్తామని శ్రీధర్ వెంబు తెలిపారు.

# మాగంటి సునీతపై అనుచిత వ్యాఖ్యలు

**మహిళలకు పొన్నం, తుమ్మల క్షమాపణలు చెప్పాలి**
**ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్**

హైదరాబాద్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్): 'మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..?' అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శిం చారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు.

# గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు

**రేవంత్ మాటలు నమ్మశక్యంగా లేవు**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్):**

గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమిషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమిషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అ÷-దదె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

**చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ**

**చండీఘడ్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్):**

హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజగా ఓ ఎఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

# హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

**తాత్కలిక బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం**

**చండీఘడ్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్):**

హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏండీగా ఓం ప్రకాశ్ సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయన.. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది. రో వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఈ ఆత్మహత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని.. అలాగే పూరన్ కుమార్ మరణించే ముందు పేర్కొన్న ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది. పూరన్ కుమార్ భార్య అమ్నేతి కుమార్.. అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్ సమయంలో.. హర్యానా ముఖ్యమంత్రి నయిబ్ సింగ్ సైనీ సారథ్యంలోని ఉన్నతాధికారి బృందం విదేశాల్లో పర్యటిస్తుంది.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు






**మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక**

**హైదరాబాద్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

# తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

**మాగంటి సునీతను అవమాన పరుస్తారా**
**మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్**

**హైదరాబాద్,అక్టోబర్14(జై భీమ్ న్యూస్) :**

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# గాడిద చర్మం నుంచి ఔషధాల తయారీ

**పాక్ నుంచి 2వేల గాడిదలు కొన్న చైనా**

**లాహోర్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్):**

చైనా తాజాగా పాకిస్థాన్ నుంచి రెండు వేల గాడిదలను కొనుగోలు చేసింది. పాకిస్థాన్ నుంచి చైనా అత్యధికంగా గాడిదలను దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో 2024లో ఈ రెండు దేశాల మధ్య డీల్ కుదిరింది. ఈ డీల్ ప్రకారం చైనాకు పాకిస్థాన్ 20 వేల గాడిదలను ఎగుమతి చేయాలి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లోని కరాచీ పోర్ట్‌కు సమీపంలో ఓ భారీ కబేళాను నిర్మించాలని చైనా భావిస్తోంది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం 52 లక్షల గాడిదలు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక గాడిదలను కలిగిన మూడో దేశంగా పాకిస్థాన్ ఉంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ గాడిదలను దిగుమతి చేసుకునేందుకు చైనా గతేడాది ఒప్పందం కుదుర్చుకుంది. గాడిద చర్మంతో చైనాలో సాంప్రదాయ ఔషధాలను తయారు చేస్తారు. గాడిద చర్మాన్ని ఉపయోగించి ఎజియావో అనే సాంప్రదాయ ఔషధాన్ని చైనీయులు తయారు చేస్తారు. ఈ ఔషధం రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, అలసట, కణితులను తగ్గించడానికి, రక్తహీనత చికిత్సకు సాయపడుతుందని చైనీయులు నమ్ముతారు. ఎజియావో ఔషధానికి చైనాలో భారీ డిమాండ్ ఉంది . అయితే ఈ ఔషధ తయారీకి తగినన్ని గాడిదలు చైనాలో లేవు. దీంతో గాడిదల కోసం పాకిస్థాన్‌పై ఆధారపడుతున్నారు. అయితే చైనా డీల్ కారణంగా పాక్‌లో గాడిదలకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని సమాచారం. ఐదేళ్ల క్రితం ఒక్కో గాడిద ఖరీదు రూ.30 వేలుగా ఉండేదట. ప్రస్తుతం పాక్‌లో ఒక్కో గాడిద ఖరీదు రూ.2 లక్షలకు పైగా పలుకుతోందట. దీంతో గాడిదలను ఉపయోగించి పనులు చేసుకుని పాక్ వాసులు కష్టాలు పడుతున్నారట.

# బనకచర్లపై ఎపిని నిరోధించండి

**కేంద్రానికి మరోమారు తెలంగాణ లేఖ**

**హైదరాబాద్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్):**

పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే, నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరారు. టెండర్, భూసేకరణ విషయంలో ముందుకెళ్లకుండా చూడాలని కోరారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు లంచం డిమాండ్

**నాగర్‌కర్నూల్,అక్టోబరు14(జై భీమ్ న్యూస్):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలోని వంగూర్ మండలం మాచినోనిపల్లి గ్రామం టీజీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన లైన్‌మెన్ తోట నాగేంద్ర మంగళవారం రూ.15 వేలు లంచం తీసుకుంటూ చిక్కాడు. వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం రైతులు లైన్‌మెన్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు మహబూబ్‌నగర్ పరిధిలోని ఏసీబీని ఆశ్రయించగా మంగళవారం అధికారులు పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ లైన్‌మెన్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని అధికారులు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అవినీతికి పాల్పడే వారి సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. వాట్సప్ నంబర్ 9440446106కు తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.

# తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

**కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం**

**న్యూఢిల్లీ,అక్టోబర్14(జై భీమ్ న్యూస్) :**

తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించ డానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి... దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్‌లో అదృశ్యమైన పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్‌లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి..తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE



## ‘మీసాల పిల్ల’ పాట వచ్చేసింది..

మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌తో అభిమానుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న ‘మన శంకర వర ప్రసాద్ గారు’ సినిమాలోని ‘మీసాల పిల్ల’ అనే పాట లిరికల్ వీడియోను పంచుకున్నారు. ఆ పాట వివరాలను స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ఈ పాటను దిగ్గజ గాయకుడు ఉదిత్ నారాయణ్ ఆలపించడం విశేషం. ఈ విషయాన్ని ప్రకటిస్తూ చిరంజీవి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ మెలోడీకి భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఉదిత్ నారాయణ్‌తో పాటు శ్వేతా మోహన్ కూడా ఈ గీతాన్ని ఆలపించారు. గతంలో చిరంజీవి చిత్రాలలోని ఎన్నో సూపర్ హిట్ గీతాలకు ఉదిత్ నారాయణ్ తన గాత్రాన్ని అందించారు. చాలా కాలం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో పాట రానుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార, కేథరిన్ ట్రెసా కథానాయికలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అప్‌డేట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.



## సినీ ఫీల్డ్‌లోకి వచ్చేందుకు చాలా పోరాటాలు చేయాల్సి వచ్చింది

బాలీవుడ్ సినీ రంగంలోకి అడుగుపెట్టడానికి తాను ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందని సీనియర్ నటి రాణి ముఖర్జీ అన్నారు. మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆమె, ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో రాణి ముఖర్జీ సినీరంగంలో తన తొలి రోజులు, ఎదుర్కొన్న సవాళ్లు, నటిగా తన దృక్కోణం గురించి పంచుకున్నారు. తాను సినీరంగంలోకి అడుగు పెట్టేందుకు మొదట్లో తన తండ్రి రామ్ ముఖర్జీ కూడా సమర్థించలేదని ఆమె అన్నారు. ఆ రోజుల్లో సినిమా కుటుంబాల పిల్లలు, ముఖ్యంగా అమ్మాయిలు నటనను వృత్తిగా ఎంచుకోవడం అరుదైన విషయంగా ఉండేదన్నారు. తాను పాఠశాలలో సినిమా కుటుంబం నుంచి వచ్చానని చెప్పుకోలేదని తెలిపారు. ఒక దశలో తన తల్లి కూడా నిర్మాతను కలిసి సినిమా నుంచి తనను తొలగించమని కోరిందన్నారు. స్క్రీన్ టెస్ట్‌లో మంచి ఫలితం రావడంతోనే నటించడానికి ఒప్పుకున్నారని చెప్పారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, యువతలో చాలా మంది నటులుగా మారాలనే ఆకాంక్షతో ముందుకు వస్తున్నారని అన్నారు.



## క్యూట్ వర్డ్ అనుకుని వాడేశా: రాశీ ఖన్నా

ప్రముఖ కథానాయిక రాశీ ఖన్నా ఇటీవల చేసిన ఓ వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె వాడిన అభ్యంతరకర పదంపై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో, దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. తాను ఆ పదాన్ని బూతు అని తెలియక వాడానని, అదొక క్యూట్ వర్డ్ అని భావించానని స్పష్టం చేశారు. సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా జంటగా నటించిన తాజా చిత్రం ‘తెలుసు కదా’. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ క్రమంలో ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా, హీరో సిద్ధు గురించి మాట్లాడుతూ.. అతని కాన్ఫిడెన్స్ చూసి తానొక ‘పిచ్చి ములిడ’లా చూస్తూ ఉండిపోయానని వ్యాఖ్యానించారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెపై విమర్శలు గుప్పించారు. ఈ వివాదంపై రాశీ ఖన్నా స్పందిస్తూ, “నిజంగా అది ఒక బూతు పదమని నాకు తెలియదు. నేను దాన్ని ఓ అందమైన, క్యూట్ వర్డ్ అనుకున్నాను. అందుకే అలా అనేశాను. తర్వాత నా స్నేహితురాలు ఫోన్ చేసి దాని అసలు అర్థం చెప్పింది” అని చెప్పుకొచ్చారు. ఆమెకు మద్దతుగా హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా మాట్లాడారు. తమ సినిమాలో ఒక బామ్మ పాత్ర ఈ పదాన్ని వాడుతుందని, రాశీకి దాని అసలు అర్థం తెలియదని, క్యూట్ వర్డ్ అనే భ్రమలోనే ఆమె మాట్లాడిందని ఆయన తెలిపారు. ఈ వివరణ తర్వాత కూడా కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీనిధి శెట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ‘రాజా సాబ్’ పోస్టర్ డ్రెస్‌తో మాళవిక సందడి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్ థ్రిల్లర్ ‘ది రాజా సాబ్’ సినిమా చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ గ్రీస్‌లో మిగిలి ఉన్న రెండు పాటల చిత్రీకరణలో బిజీగా ఉంది. ఈ సందర్భంగా సినిమా హీరోయిన్లలో ఒకరైన మాళవిక మోహనన్, తన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖాతాల్లో పోస్ట్ చేసిన ఒక ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్‌లో ‘ది రాజా సాబ్’ సినిమా పోస్టర్‌తో డిజైన్ చేసిన డ్రెస్‌ను ధరించి ఆమె కనిపించారు. “లైట్స్, కెమెరా, గ్రీస్!” అనే క్యాప్షన్‌తో ఈ ఫోటోను పంచుకున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఒక రోజు ముందే దర్శకుడు మారుతి కూడా ఇదే తరహాలో సినిమా పోస్టర్ ఉన్న టీ-షర్ట్ ధరించి ఉన్న ఫోటోను షేర్ చేశారు. ఇప్పుడు హీరోయిన్ కూడా అదే తరహాలో ప్రమోషన్ చేయడంతో సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, డబ్బింగ్ పనులు కూడా ప్రారంభమయ్యాయని సమాచారం. పాటల చిత్రీకరణ పూర్తయితే సినిమా మొత్తం పూర్తయినట్లే. ఇటీవల దర్శకుడు మారుతి, పాటల్లో ప్రభాస్ ఎనర్జీని చూసి తాను ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ‘బాహుబలి’ సినిమాలో కట్టప్ప, బాహుబలి పాదాన్ని తన తలపై పెట్టుకునే ఐకానిక్ సీన్‌ను పోస్ట్ చేస్తూ, “నా డార్లింగ్ ప్రభాస్ ఎనర్జీ చూస్తుంటే ఇది గుర్తొచ్చింది” అని తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ప్రభాస్ కెరీర్‌లో పూర్తిస్థాయి హారర్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. తొలుత ఈ ఏడాది డిసెంబర్ 5న విడుదల చేయాలని భావించినా, తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ, తమన్ సంగీతం అందిస్తున్నారు.